# విపరీతమైన దగ్గు... తగ్గేదెలా..?

డైలీ హెల్త్ డైరీ






డాక్టర్ రాజశేఖర్,
ష్యూర్‌కేర్ హోమియోపతి

మా అబ్బాయికి 5 సంవత్సరాలు. నెల రోజులుగా విపరీతమైన దగ్గు వస్తోంది. గట్టిగా పూర్తి ప్రెజర్ పెట్టి దగ్గిన ప్రతిసారీ గొంతుకు ఏమవుతుందో అని భయం కలుగుతోంది. దగ్గినపుడు ముఖం నల్లబడుతోంది. ఇన్‌హేలర్స్ వాడినా లాభంలేదు. టెస్ట్ చేసి టిబి లేదని కూడా చెప్పారు. అయితే మా అబ్బాయి ఎప్పుడూ చల్లని నీటితోనే స్నానం చేయడానికి ఇష్టపడతాడు. గోరువెచ్చని నీటితో కూడా స్నానం చేయడు. దీనివల్ల ఏమైనా దగ్గు తగ్గడం లేదా? దయచేసి హోమియోలో ఏదైనా పరిష్కారం ఉంటే తెల్పండి. – కృష్ణకుమారి, వైజాగ్

దగ్గినపుడు ముఖం రంగు మారడం, ఆగకుండా దగ్గురావడం, దగ్గుతోపాటు వాంతి రావడం వంటివి కోరింత దగ్గు లక్షణాలు. చల్లని నీటితోనే స్నానం చేయడం వల్ల సమస్య వస్తుంది అని చెప్పలేము. అయితే ఈ లక్షణాలను బట్టి మీ అబ్బాయికి 'మెఫైటిస్' అనే హోమియో మందు చాలా బాగా పనిచేయవచ్చు. మీరు మెఫైటిస్ మందును 3ఎక్స్ పొటెన్సీలో రోజుకు రెండు పూటలా రెండు వారాల వరకు వాడండి. సమస్య నయమవుతుంది.

నాకు 25 సంవత్సరాలు. కొన్ని సంవత్సరాలుగా నాకు గజ్జల్లో చర్మం నల్లబడి విపరీతమైన దురద వుంటోంది. చలికాలంలో చర్మంపై పొక్కులు ఏర్పడి దురద, రక్తం కారడం, చీము పట్టినట్టుగా తడిగా అనిపించి, తొడల వరకు వ్యాపిస్తుంది. ఎన్ని మందులు వాడినా పెద్దగా ఫలితం ఉండట్లేదు. దీనికి హోమియోలో ఏమైనా మందులు ఉంటే తెలపండి. నా సమస్య పూర్తిగా తగ్గడానికి అవకాశం ఉందా?

– సురేష్‌బాబు, గుంటూరు

డా॥ రాజశేఖర్
ష్యూర్‌కేర్ హోమియోపతి
• చిన్న పిల్లల సమస్యలు • చర్మ వ్యాధులు • దగ్గు/జలుబు
• ఆస్తమా • ఫిట్స్ • టాన్సిలైటిస్ & సైనసైటిస్
• గ్యాస్ట్రిక్ & ప్రైమరీ క్యాన్సర్స్ • మలబద్ధకం
• సైకియాట్రిక్ ప్రాబ్లమ్స్ • ఇన్‌ఫర్టిలిటీ & సెక్స్ సమస్యలు
అపాయింట్‌మెంట్ కొరకు
ఫోన్ : 92463 57595
www.surecare.in

చర్మవ్యాధి రావడానికి గల కారణాన్ని తెలుసుకొని కాన్‌స్టిట్యూషనల్ పద్ధతిలో దీర్ఘకాలం మందులు వాడటం వలన సమస్యను పూర్తిగా తగ్గించవచ్చును. సమస్య చలికాలంలో ఎక్కువ అవుతోంది. శుభ్రతను పాటించడం అవసరం. తడిగా ఉండే లోదుస్తులు వాడడం వల్ల సమస్య పెరుగుతుంది. అందువల్ల, పొడిగా ఉండే దుస్తులను వాడండి. డియోడరెండ్స్ వాడడం వల్ల కూడా సమస్య పెరగవచ్చు. తగు జాగ్రత్తలు తీసుకోండి. 'పెట్రోలియం 200' పొటెన్సీలో వారానికి ఒక డోసు వాడుతూ ప్రతిరోజు మెడికేటెడ్ పిల్స్ రెండుపూటలా వాడండి.



మా అమ్మాయికి 10 సంవత్సరాలు. ఇంకా మెన్సస్ మొదలుకాలేదు కానీ తెలుపు అవుతోంది. ఇంత చిన్న వయసులో తెలుపు కావడం ఏదైనా పెద్ద సమస్యా? దీనికి హోమియోలో ఏమైనా మందులు ఉంటే తెల్పండి.

– ఓ సోదరి, తిరుపతి

కొంతమంది పిల్లల్లో వీక్‌నెస్ వల్ల గాని, ఫంగల్ ఇన్‌ఫెక్షన్స్ వల్ల గాని సన్నని, ట్రాన్స్‌పరెంట్ ఫ్లూయిడ్ డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుంది. చిన్న పిల్లల్లో ల్యుకోరియా (వైట్‌డిశ్చార్జ్)కి నేట్రమ్‌మ్యూర్ మందు 200 పొటెన్సీలో వారానికి ఒక డోసు చొప్పున ఇవ్వండి – సమస్య తగ్గిపోతుంది. ఒకసారి గైనకాలజిస్టను సంప్రదిస్తే మంచిది.

నా భర్తకు 45 సంవత్సరాలు. కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఎప్పుడు చూసినా నవ్వుతూ ఉంటాడు. ఆకలి వుండదు. కేవలం కాఫీ, టీలతో పొట్ట నింపుకుంటాడు. సడెన్‌గా గుండె దడ వస్తుంది. చిన్న విషయానికే విపరీతమైన టెన్షన్‌కి లోనవుతాడు. విపరీతమైన సెక్స్ కోరికలు. కానీ వీర్యస్ఖలనం తొందరగా అవుతుంది. ఇంతవరకు ఏ వైద్యునికీ చూపించలేదు కానీ, ఏదో మానసిక సమస్య అనిపిస్తుంది. మానసిక వైద్యుని దగ్గరకు అంటే ఆయన రాడు. ఈ సమస్యను హోమియో మందులతో నయం చేయవచ్చా?

– ఓ సోదరి, కొత్తగూడెం

ఖచ్చితంగా మీ భర్త హిస్టీరియా అనే మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. మానసిక సమస్య రావడానికి గల కారణాన్ని బట్టి, వ్యక్తి స్వభావాన్ని బట్టి మందులు వాడితే సమస్యను పూర్తిగా తగ్గించవచ్చు. మీరు ప్రస్తుతం 'మాస్కస్' (moschus)అనే మందును 10M పొటెన్సీలో 10 రోజులకు ఒక డోసు వాడుతూ, రెండు పూటలా సాక్రమ్‌లాక్టిస్‌ను నెలరోజుల వరకు వాడండి. సమస్య తీవ్రతను బట్టి హోమియో వైద్యుని సంప్రదించండి.